జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 2 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 8



## సకాలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి

### పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



గోదావరిఖని, నవంబర్ 1, ప్రజాజ్యోతి

నిర్దేశించిన కాలవ్యవధిలో ప్రణాళికాబద్ధంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ ఆదేశించారు. రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ జి–1, సింగరేణి కమ్యూనిటి హాల్ లో ఎన్యూమరేటర్లకు , సూపర్ వైజర్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రణాళికా శాఖ నుండి జారీ చేసిన మార్గదర్శకాలననుసరించి సమగ్ర సర్వే ఫారమ్ నింపాలని అన్నారు. తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లోని అన్ని ఇళ్లను

మిగతా 2 లో...



## ప్రజల భవిష్యత్తును నిర్ణయించేదే...

# కులగణన

- సర్వే సక్సెస్ కు ప్రజలందరూ సహకరించాలి..
- తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలకు సిఫార్సు చేస్తాం..
- బాధ్యులపై సీరియస్ యాక్షన్ ఎవరు మిస్ కావద్దు..
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది..
- ప్రజల ఆశలను బీసీ కమిషన్ వమ్ము చేయదు ..
- ఎవరి ఒత్తిడికి తలొగ్గదు..
- ఉన్నది ఉన్నట్లు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తాం..
- క్షేత్రస్థాయి పరిస్థితులను ఆధారంగా నిర్ణయాలు ఉంటాయి..
- బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- వివిధ అంశాలపై బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు బహిరంగ విచారణ
- ఓపిగ్గా విన్నపాలను స్వీకరించిన బృందం సభ్యులు

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుంచి చేపడుతున్న కుల గణన సమగ్ర కుటుంబ సర్వే ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందని బిసి కమిషన్ ఛైర్మన్ గోపి శెట్టి నిరంజన్ వెల్లడించారు. ఇది బృహత్తర కార్యక్రమాన్ని ఇందులో ఎవరు మిస్ కాకుండా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే చేసే అంశంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. 10 గంటల నుంచి 7 గంటల వరకు వివిధ బీసీ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపిగ్గాగా ఛైర్మన్ తో పాటు సభ్యులు ఆలకించారు. దాదాపు 9 గంటల పాటు ఓపికగా అందరి నుంచి విన్నపాలు అందుకున్నారు. సాయంత్రం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు సమగ్ర కుటుంబ సర్వే మిస్ అయితే మళ్ళీ ఎప్పుడు జరుగుతదో తెలియదని, రాష్ట్రంలో ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారు బీసీలు ఓసీలు, ఎస్సీ ఎస్టీలు మైనార్టీలు సంచార జాతులు ఎంతమంది ఉన్నారో ఈ సర్వే ద్వారా వెల్లడవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితిని

మిగతా 2 లో...



## అక్రమంగా ఇసుకను తోడేస్తున్న...

# ఇసుకాసురులు

- వామ్మో నాగులపేట వాగులో ఇసుక తోడేళ్లు
- భావితరాలకు ఇస్కుంటుందా..?
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ఇంకెన్నాళ్లు ఇసుక తోడేళ్ళ ఆగడాలు
- ఇసుక రీచ్ ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం

కోరుట్ల, నవంబర్ 1, ప్రజాజ్యోతి

వాగు పరివాహక ప్రాంతాలలో అధికంగా నీరు ప్రవహిస్తున్నప్పటికీ ఇసుకసురులు మాత్రం తమ అక్రమ దందాను కొనసాగిస్తున్న తంతు మండలంలో చర్చనీయంసంగ మారింది. కోరుట్ల మండలంలోని నాగులపెట గ్రామం వాగు నుండి టాక్టర్ ద్వారా అక్రమంగా తోడుతున్నారు. ఇసుక మాఫియా ఆగడాలు అదుపు లేకుండా ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షలు దండుకుంటున్నారు. ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఆదాయానికి ఖజానా వెళ్తుందని పలువురు బహిరంగంగానే మాట్లాడుతు న్నారు. ఇంకెన్నాళ్లు ఈ ఇసుక తోడేళ్ళ ఆగడాలు అడ్డుకట్ట వెయ్యకపోతే భావితరాలకు అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని ఎద్దేవ చేస్తున్నారు.ఇష్టం వచ్చినట్లుగా పగలు డంపులుగా ఏర్పాటు చేసుకొని రాత్రి సమయాల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పం దించి ఇసుక మాఫియాకు అడ్డుకొని వాగులు కోతకు గురికాకుండా భూగర్భ జలాలను కాపాడాలని మైనింగ్, రెవెన్యూ,అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తూర్పార పట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి..



- ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి...
- కొనుగోలు కేంద్రాల సందర్శనలో అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి..
- ధాన్యం కుప్పలు పోసి 20రోజులైన తూకం వేయడం లేదని అధికారులను ప్రశ్నించిన రైతులు..

2 లో...




## గుట్టుగా...

# ఫైనాన్స్ దందా..

2 లో..

- 10 శాతం వడ్డీ వసూలు
- అప్పులు చెల్లించలేక పారిపోతున్న బాధితులు
- అప్ప చెల్లించకుంటే తాకట్టు పెట్టిన వస్తువు జప్తు

సామాన్య, మధ్య తరగతి ప్రజల అవసరాలను ఆసరా చేసుకున్న కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బంగారు అభర ణాలు, మోబైల్ ఫోన్స్, ద్విచక్ర వాహనాలను తాకట్టు పెట్టుకొని డబ్బులను అప్పగా ఇస్తు అధిక వడ్డీలను బాదుతున్నారు. గతంలో అధికారులు ఫైనా ఫైనాన్స్ లపై దాడులు చేయడంతో కొన్ని రోజులు స్తబ్ధుగా ఉండి చాప కింద నీరులా మారి వ్యాపారాన్ని మళ్లీ మొదలుపెట్టారు.



◆ హుజూరాబాద్, ప్రజాజ్యోతి

## తూర్పార పట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి...

*చిగురుమామిడి, నవంబర్ 1, ప్రజాజ్యోతి*

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి,సుందరగిరి,బొమ్మనపల్లి,ఇందుర్తి,గునుకులపల్లి తదితర గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తూర్పార పట్టిన నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు.వెంటనే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్ల వద్ద ఉన్న రిజిస్టర్ లను పరిశీలించి ప్రతిరోజు వచ్చిన వరి ధాన్యాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందా లేదా అని రైతు బద్దం మల్లారెడ్డి, మంద శ్రీనివాస్, శ్రీమూర్తి వెంకన్న, రమేష్, పిట్టల కనుకవ్వలు ప్రశ్నించారు.కొనుగోలు సెంటర్ వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదని,దీంతో దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వరిధాన్యాన్ని తూర్పార పట్టాలంటే యంత్రాలు సరిపోవని, వరి ధాన్యం గతంలో ఎప్పుడు కూడా తూర్పార పట్టలేదని ఇప్పుడు కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేయటం తగదని రైతులు స్పష్టం చేశారు.ప్రభుత్వానికి రైతులు పండించిన ధాన్యాన్నికొనుగోలు చేసే ఆలోచన ఉందో లేదో స్పష్టం చేయాలని రైతులు అధికారులను ప్రశ్నించారు.లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరైనది కాదన్నారు.ఎన్నికలకు ముందు 500రూపాయల బోనస్ వరి ధాన్యానికి ఇస్తామని చెప్పి,అధికారులకు వచ్చాక కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో సీఈవో నరసయ్య,కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్, పలు శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## సకాలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

సందర్శించి సర్వే ఉద్దేశ్యాన్ని వివరించి పూర్తి వివరాలు సేకరించి షెడ్యూల్ పూరించాలన్నారు. సర్వే షెడ్యూల్ ముందుగా తెలిపి కుటుంబ సభ్యులు తమ వద్ద ఆధార్ కార్డు , రేషన్ కార్డు , ధరణి పాసు పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కంప్యూటర్ ప్రొజెక్టర్ సహాయంతో ఎన్యూమరేటర్లకు , సూపర్ వైజర్ లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో అడిగిన వివరాలను పూరించడం పై డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.రామగుండం తహశీల్దార్ కుమార స్వామి , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , ఆర్ ఐలు శంకర్ రావు ,కరుణాకర్ ,సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ ,మెప్మా టి ఎం సి ఊర్మిళ , సిఓలు , ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు పాల్గొన్నారు. కాగా నగర పాలక సంస్థ పరిధిని 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి ఒక్కొక్క బ్లాకుకు 150 నుండి 175 వరకు ఇండ్లు కేటాయించారు.ఎన్యూమరేటర్ల కు సర్వే సామాగ్రి పంపిణీ చేశారు.

# ప్రజల భవిష్యత్తును నిర్ణయించేదే కుల గణన

(మొదటి పేజీ తరువాయి... )

అంచనా వేయడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజలందరూ ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ప్రజల ఆశలను బీసీ కమిషన్ మమ్ము చేయదని, వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిడి కి తలొగ్గే ప్రసక్తి లేదని, బీసీల రిజర్వేషన్ అంశంపై ఉన్నది ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. దీనికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.తాము ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తున్నామని చెప్పారు. ఎక్కడ కూడా ఇలాంటి ఒత్తిళ్ళకు లొంగకుండా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. చిత్తశుద్ధితో పని చేస్తున్నామనీ, ఎవరికి భయపడమనీ, ఎలాంటి తయిలాలు ఆశించేది లేదు.. ఆత్రుత పడేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుంచి 90 వేల మంది ఎన్యుమారేటర్లతో సమగ్ర కుటుంబ సర్వే జరపబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కుల సంఘాలు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ఎవరినీ ఇందులో నుంచి విస్మరించవద్దని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించకుండా సర్వేకు సహకరించాలని కోరారు. కోర్టులంటే తమకు అపార గౌరవం ఉన్నదని, వాటి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తామన్నారు.బీసీ కమిషన్ నిర్విఘ్నంగా బీసీల సామాజిక ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షించేందుకు నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.బీసీలకు సంబంధించిన అనేక సమస్యలు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై సమగ్రంగా క్రోడీకరించి తగిన నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల వెంట ఉండాలని సూచించారు. గత బిఆర్ఎస్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే నివేదిక ఎక్కడుందో ఆ



దేవుడు కూడా తెలియదన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమారేటర్లు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎవరైనా కులాలపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు ఉన్నది ఉన్నట్లు వివరాలు నమోదు చేయాలని సూచించారు. బహిరంగ విచారణలో పేరు తెలియని కులాలు సైతం తమ దృష్టికి వచ్చాయని, వారి బాధలు హృదయ విదారకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయపరమైన అన్ని విషయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తెలిపారు. బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాశ్ రావు మాట్లాడుతూ బహిరంగ విచారణలో బీసీ కులాలు, జాతుల్లో నెలకొన్న ఆవేదన తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తమ కమిషన్ పట్టుదలతో బీసీలకు రిజర్వేషన్ల కల్పనకు ముందుకెళ్తుందని తెలిపారు. బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాల లక్ష్మి కొన్ని దశాబ్దాల ప్రజల కల రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చబోతున్నదని తెలిపారు. అన్ని కులాల లెక్క తేలేందుకు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజల జీవన విధానాలపై, ఆర్థిక స్థితిగతులు అన్నింటిపై వివరాలు సేకరిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సర్వేను ప్రజలందరూ విజయ వంతం చేయాలని ఏ ఒక్కరు మిస్ కావద్దని కోరారు. బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యూమరేటర్లు పకడ్బందీగా, ఎందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ సర్వే తోనే విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల ప్రజల, భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు.

**ప్రజలంతా కలిసికట్టుగా సర్వేను విజయవంతం చేయాలి.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

ప్రజల సంక్షేమానికి నవంబర్ 6 నుంచి ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలంతా కలిసికట్టుగా విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బీసీల రిజర్వేషన్ అమలుకు విచారణ జరిపేందుకు బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులు జిల్లాలో పర్యటించారని తెలిపారు. బీసీ కులాల ప్రతినిధులు, నాయకులు,ప్రజల నుంచి అన్ని వివరాలను విజ్ఞప్తులను వారు స్వీకరించారని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే కి సంబంధించిన హౌస్ లిస్టింగ్ ఎక్సర్సైజ్ శుక్రవారం నిర్వహించామని వెల్లడించారు. వెనుకబడిన తరగతుల వారి ఆవేదనను బీసీ కమిషన్ ఆలకించిందని చెప్పారు. వైద్య, ఉద్యోగ రాజకీయ పరంగా వారికి రిజర్వేషన్లు కల్పించే అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ ఒక్కరూ మిస్ కాకుండా అందరి వివరాలు నమోదు చేసేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు. జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కులగణన సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ముందుకెళ్తున్నదని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల అమలుకు సంబంధించి బీసీ కమిషన్ సభ్యులు విచారణ జరిపారని చెప్పారు. ఇందులో బిసి కులాల ప్రతినిధులు ప్రజాప్రతినిధులు అన్ని వివరాలు వారికి అందజేశారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ ఆర్డిఓ కే మహేశ్వర్, బి సి డి వో అనిల్ ప్రకాష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**9 గంటల పాటు విచారణ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కామా సభ్యులు 9 గంటల పాటు బహిరంగ విచారణ చేపట్టారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని.. మా పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాము వెనుకబడ్డామని.. వేరే కులంలో చేర్చాలని విన్నవించారు. బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు.విజ్ఞప్తులు స్వీకరణ.. ఈ సందర్భంగా నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు. తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులు ఓపిగ్గా దాదాపు 9 గంటల పాటు విన్నపాలం స్వీకరించారు. అందరూ ఇచ్చేంతవరకు వేచి చూసి దరఖాస్తులను స్వీకరించారు.

**ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు**

అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, జగిత్యాల,కలెక్టర్ సత్యప్రసాద్ సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదనపు కలెక్టర్లు, జిల్లా ఉన్నత అధికారులు బీసీ సంక్షేమ శాఖ అధికారులు,పాల్గొన్నారు.

# గుట్టుగా ఫైనాన్స్ దందా ..

*హుజూరాబాద్, నవంబర్ 1, ప్రజాజ్యోతి*

తమ తమ అవసరాల నిమిత్తం వస్తువులను తాకట్టు పెట్టుకొని డబ్బులు తీసుకున్న వారు గడువు లోగా కట్టకపోతే ఆ వస్తువులను జప్తు చేసుకుంటున్నారు. వారి అవసరాల నిమిత్తం వారు ఉన్న పరిస్థితుల్లో ఎంత వడ్డీ అయిన పర్వాలేదు డబ్బులు కావాలని తీసుకుంటున్న ఆ అప్పులు చెల్లించలేక ఊరి వదిలి పారిపోయిన వారు సైతం లేకపోలేదు. హుజురాబాద్ ప్రాంతంలో ఈ దందా గత కొన్ని సంవత్సరాలు జరుగుతున్న పోలీసులకు గానీ, అధికారులకు గానీ ఎవరు ఫిర్యాదు చేయక పోవడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారులు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. హుజూరాబాద్ పట్టణంలో ఇలా వస్తువులను తాకట్టుగా పెట్టుకొని ఎక్కువ వడ్డీలకు వసూలు చేస్తూ సామాన్య ప్రజలను దో చేస్తున్నారు. పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 50 నుండి 100 వరకు వ్యక్తు లు ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఆక్రమంగా సామాన్య ప్రజల వద్ద నుండి అధిక వడ్డీలు వసూ లు చేస్తున్న ఇలాంటి వారిపై అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వీరి దందా మూడు పువ్వులు ఆరు కాయలు వీరాజిల్లుతుంది. అప్పుగా తీసుకున్న వ్యక్తులు అధిక వడ్డీల భారం పడుతుండడంతో తమ సామాగ్రిని కొల్పోక తప్పడం లేదు.

**– పది వేలకు రోజుకు 100 చొప్పన వసూళ్ళు**

పట్టణానికి చెందిన కొందరు వడ్డీ వ్యాపారులు సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అప్పు కోసం వచ్చే వారిని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏదైన వస్తువును తాకట్టు పది వేల రూపాయలను అప్పుగా తీసుకుంటే రోజుకు వంద రూపాయల చొప్పున వడ్డీగా చెల్లించాలని గడువు లోగా చెల్లించకపోతే తాకట్టుగా పెట్టిన వస్తువులు జప్తు చేస్తామని చెప్పుతూ డబ్బులను అప్పుగా ఇస్తున్నారు. అప్పు ఇచ్చే సమయంలో ఎంత డబ్బులు తీసుకున్నారు. ఎంత వడ్డీ చొప్పు తీసుకున్నారో సదరు వ్యక్తితో చెప్పిస్తూ వీడియో రికార్డులను తమ వద్ద పొందుపర్చుస్తున్నారు వడ్డీ వ్యాపారులు. దీంతో పాటు ప్రామిసరీ నోట్లపై సైతం తీసుకున్న అప్పు వివరాలు, తేదీని కూడా రాయకుండా అప్పు తీసుకున్న వారితో సంతకాలు పెట్టిస్తున్నారు. తీరా అప్పు చెల్లించే గడువులోపు చెల్లించకపోతే ఆయా ప్రామిసరి నోట్లపై తీసుకున్న దానికంటే ఎక్కువ డబ్బులు రాస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**– గుట్టు చప్పుడు కాకుండా అక్రమ ఫైనాన్స్‌లు**

గతంలో ఫైనాన్స్ లపై సంబంధిత శాఖ అధికారులు దాడులు చేయడంతో హుజూరాబాద్ పట్టణంలోని సుమారు వందకు పైగా ఉన్న ఫైనాన్స్ లు మూసి వేశారు. కానీ, కొంచం సద్దుమణిగాక బోర్డులు లేకుండా, ఫోన్ల ద్వారా అవసరం ఉన్నవారికి డబ్బులను అప్పుగా ఇస్తూ ఎక్కువ మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. మళ్ళీ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో వారి ఈ దందా పునఃప్రారంభించారు. 100కు 10 చొప్పున వడ్డీలు వసూలు చే స్తూ పేద ప్రజల పొట్టగొడుతున్నారు.. వీటికి తోడు గిర గిరి పేరుతో మరో దందాను సైతం హుజారాబాద్ లో జోరుగా నిర్వహిస్తున్నారు. దుకాణాదారుల అవసరాల కోసం డబ్బులను ఇస్తూ రోజు వారి వసూలు చేసుకుంటు 3 నుండి 4 చొప్పున వడ్డీలను వసూలు చేస్తున్నారు.

**– సౌ కా బీస్ పేరుతో మరో దందా..**

వివిధ అవసరాల నిమిత్తం అప్పులు తీసుకుంటున్న వారి అవసరాలను ఆసరా చేసుకున్న కొంత మంది వడ్డీ వ్యాపారులు సౌ బీస్ పేరుతో మరో దందాను ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో అప్పు కావాలని వచ్చే వారి అవసరాన్ని బట్టి వడ్డీలను వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక రోజుకు 100 రూపాయలకు 20 రూపాయల చొప్పున వసూలు చేస్తూ నయా దందాను చేస్తున్నారు. ఒకరోజుకే 20 రూపాయల చొప్పున వడ్డీలు చెల్లించలేక సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. డబ్బులు చెల్లించకపోతే బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

**– అప్పులు చెల్లించలేక పారిపోతున్న బాధితులు**

అధిక వడ్డీలకు అప్పుగా తెచ్చుకున్న డబ్బులను చెల్లించలేక బాధితులు ఊరు వదిలి వెళుతున్న సంఘటనలు హుజురాబాద్ లో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల హోటల్ యజమాని తాను తీసుకున్న అప్పులను చెల్లించలేక హోటల్ ను మూసివేసి ఊరు వదిలి వెళ్ళిపోయాడు. అలాగే విద్యానగర్ కు చెందిన ఓ ఫైనాన్స్ వ్యాపారి సైతం పలువురి వద్ద లక్షల్లో అప్పులు చేసి పారిపోయాడు. ఇలా చెప్పుకుంటూ పోతే హుజురాబాద్ ప్రాంతంలో అప్పులు చెల్లించలేక పారిపోయిన వారి జాబితా పదుల సంఖ్యలో ఉంటుందనడంలో అతిశయక్తి లేదు. ఇలాంటి అక్రమ వడ్డీ వ్యాపారుల పై అధికారులు చర్యలు తీసుకొని కాపాడాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు.

# 5లక్షల విలువ చేసే కాపర్ వైర్ దొంగిలించిన ముఠా అరెస్ట్.

**500 కిలోల రైల్వే శాఖ కాపర్ వైరు కాజేసిన దొంగలు**

**48గంటల్లో కేసు ఛేదించిన జమ్మికుంట పోలీసులు**

**అభినందించిన పట్టణ సీఐ వరగంటి రవి**



*జమ్మికుంట, నవంబర్1,ప్రజాజ్యోతి:*
రైల్వే శాఖకి చెందిన 500 కిలోల కాపర్ వైర్ ని కాజేసిన దొంగల ముఠాని 48గంటల్లోపట్టుకొని అరెస్టు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.. జమ్మికుంట పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ వరగంటి రవి మాట్లాడుతూ రైల్వే శాఖ లో 25000 మెగావాట్స్ విద్యుత్ లైన్స్ వేసే కాపర్ వైర్లని జయంత్ ఇన్ఫ్రా ప్రైవేట్ కంపెనీ పాత విద్యుత్ వైర్ల ను తొలగిస్తూ కొత్త వైర్లను వేసే క్రమంలో తీసివేసిన కాపర్ వైర్లని నిల్వ చేయడానికిజమ్మికుంటమున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో ఉన్న కాంట్రాక్టర్ గోదాం లో నిల్వ ఉంచిన సుమారు 5లక్షల విలువ చేసే కాపర్ వైర్ ను అక్టోబర్ 29న గోదాం షేటర్ తాళాలు పగల కొట్టి కాపర్ వైర్ సుమారు 500 కేజీల కాపర్ వైరు దొంగతనం జరిగినట్లు గోడౌన్ ఇంచార్జ్ జగదీష్ దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా జమ్మికుంట నుండి హైదరాబాద్ కు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న టోల్ ప్లాజాల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించగా అనుమానాస్పద స్థితిలో ఓ ఆటో, బులోరా వాహనం ప్రయాణించినట్లు గుర్తించమని తెలిపారు.. రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో సీసీ కెమెరాలలో అనుమానాస్పదంగా కనిపించిన ఆటో జమ్మికుంట పట్టణంలో కనిపించగా అనుమానం వచ్చి వాహనం తనిఖీ చేయగా ఆటోలో రైల్వే శాఖకు చెందిన కాపర్ వైర్ కనిపించిందని,ఇంతలో బాలు తన వాహనంలో పరారు అయ్యాడని, దొరికిన ఆటో డ్రైవర్ బండావతి సందీప్ ని పోలీస్ స్టేషన్ కి తరలించి విచారించగా అక్టోబర్ 29న హైదరాబాద్ కి బులోరా వాహనం డ్రైవర్ బాలు తో కలిసి ఆటో డ్రైవర్ బండావతి సందీప్ 21 సంవత్సరాలు హైదరాబాద్ నుండి 8 మంది మహిళా కూలీలను వెంట తీసుకొని జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో గోదాం షేటర్ తాళాలు పగల కొట్టికాపర్ వైర్ దొంగతనం చేసిఆటో, బులోరా వాహనాలలో కాపర్ వైర్ తరలించి కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమ కనకయ్య అనే వ్యక్తికి 400కిలోల కాపర్ వైరు విక్రయించినట్లు తెలిపారు.. దొంగతనం చేసిన రోజున 500 కిలోల వైర్ లో 100కిలోల వైర్ జమ్మికుంట పట్టణం నుండి వెళ్లే క్రమంలో మూళ్ళ పొదల్లో పడేసి మళ్లీ ఆ మిగిలిన వైరుని తీసుకెళ్లడానికి బుధవారం రాత్రి వచ్చి తీసుకెళ్తుండగా పోలీసులకు దొరుకమని చెప్పినట్లు తెలిపారు.. దొంగిలించిన రైల్వే కాపరు వైరు అని తెలిసి కొనుగోలు చేసిన కీసర మండలం నాగారం గ్రామానికి చెందిన హేమా కనకయ్య అనేవ్యక్తిని గురువారం అరెస్ట్ చేసమని తెలిపారు..పరారీలో ఉన్న బాలుని ఇతర 8 మంది మహిళలను త్వరలో పట్టుకొని విచారిస్తామని అన్నారు..రైల్వే కాపర్ వైర్ దొంగిలించిన 48 గంటల్లో కష్టపడి కేసు ఛేదించిన జమ్మికుంట పట్టణ ఎస్ఐ ఆరోగ్యం, హెడ్ కానిస్టేబుల్ మోహన్, సదయ్య, సంపత్,కానిస్టేబుల్ వేణు మిగతా సిబ్బందిని పట్టణ సిఐ వరగంటి రవి అభినందించారు...

# కారుణ్య నియామకాల అభ్యర్థులకు త్వరలోనే తీపి కబురు

**సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా...**

**గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిన మాట వాస్తవమే...**

**టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్**




*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*
జిల్లా పరిషత్ కారుణ్య నియామక అభ్యర్థులకు గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని, వారందరికీ సత్వర న్యాయం జరిగే దిశగా సమస్యను మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్తానని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని టీఎన్జీవోస్ భవన్ లో దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పి కారుణ్య నియామక అభ్యర్థులు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ను శుక్రవారం కలిశారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశ ఎజెండాలో, జడ్పీ కారుణ్య నియామకాల అంశాన్ని పొందుపరిచే విధంగా మంత్రులతో మాట్లాడనున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్టు చెప్పారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారికి త్వరలో తీపి కబురు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జెడ్పి కారుణ్య నియామక అభ్యర్థులు ఎన్జీవో సంఘ నాయకులు మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సర్దార్ హర్వింందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోటా రామస్వామి, నోముల రాహుల్ రెడ్డి, భాగ్య, సతీష్, రఘురాం రెడ్డి, సతీష్, విశాల్, నచ్చికేత్, పృధ్విరాజ్, అజిత్, షాహెబాజ్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఓట్ల నమోదు పత్రాలను అందజేసిన పలువురు కార్పోరేటర్లు



*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*
శుక్రవారం నగరంలో పలువురు మాజీ కార్పోరేటర్లు వారి వారి డివిజన్ లలో సేకరించిన ఓట్ల నమోదు చేసిన పత్రలను మాజీ మేయర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను వారి కార్యాలయంలో కలిసి అందజేసారు.ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ నవంబర్ ఆరో తారీకు నాటికి ఓటు నమోదు ప్రక్రియ ముగుస్తుందని కేవలం ఐదు రోజులు మాత్రమే ఇంకా సమయం మిగిలి ఉందని ఈ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో ఉన్న పట్టభద్రులు తమ ఓట్ల నమోదును చేసుకోవాలని వారు కోరారు.ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో దాదాపుగా పది లక్షల మంది పట్టభద్రులు ఉంటారనే అంచనా ఉంది.కానీ ఇప్పటి ఓట్ల నమోదు శాతం చూసుకుంటే మాత్రం చాలా తక్కువగా ఉంది ఇంకా ఇప్పటివరకు ఒక లక్ష ఓట్లు కూడ నమోదు కాలేదని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధవులు త్వరగా తమ ఓటును నమోదు చేసుకోవాలని ఓట్ల నమోదులో ఈ నాలుగు జిల్లాల పరిధిలో ఉండే వారు పెద్దఎత్తున ఓట్ల నమోదులో భాగస్వామ్యం కావాలని మనం వేసే ఓటే ప్రజాస్వామ్యానికి రక్షణ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఎడ్ల అశోక్, సాదవేణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్, కొత్తకొండ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి




*చొప్పదండి, నవంబర్, 1 (ప్రజాజ్యోతి ):*
నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశాన్ని ఐక్యం చేసిన ఉక్కుమనిషి అని, దేశ సమగ్రత ఐక్యత కోసం అహర్నిశలు పోరాడిన యోధుడని నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు చల్ల అనుష్ ఆకాష్ అఖిల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్న బి ఆర్ ఎస్ నేతలు



*హుజురాబాద్, నవంబర్ 01, ప్రజా జ్యోతి:*
రేవ్ పార్టీలు చేస్తూ అడ్డంగా దొరికిపోయిన బి ఆర్ ఎస్ నేతలు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రేవ్ పార్టీ చేసుకుంటూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల బి ఆర్ ఎస్ నేతలు వెనకేసుకురావడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని దిగజార్చే పనులు చేస్తుంటే కేటీఆర్ మెప్పు పొందడానికి అడ్డదిడ్డంగా వాదిస్తూ వారు చేస్తుంది గొప్ప పని అన్నట్లు సవాళ్లు విసురడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్టను దిగజారుస్తున్నారు ఇది ఏంటి అని ఎవరైనా ప్రశ్నిస్తే లీగల్ నోటీసుల పేరిట ఇబ్బందులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత జరుగుతున్న భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే బీఆర్ఎస్ నేతల నోరు మూపించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలంగాణ అసెంబ్లీలో చెప్పిన విధంగా ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతుంటే బీఆర్ఎస్ నేతలు ఈ విధంగా రేవ్ పార్టీలు చేస్తూ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని, వీరిని ఉపేక్షించవద్దని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న డ్రగ్స్ కల్చర్ పై ఉక్కుపాదం మోపాలని, డ్రగ్స్ మాటే వినిపించకుండా ఉండాలంటే పిడి యాక్ట్ నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు

# కాంగ్రెస్ కార్యాలయం లో ఇందిరా గాంధీ వర్ధంతి

*చొప్పదండి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి ):*
చొప్పదండి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. భారతదేశ మూడవ ప్రధాని అని, తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ అని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఒకటో వార్డు కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్, కడారి శంకర్, మునిగాల సుధాకర్, కళ్యాణపు శ్రీనివాస్, దూస కైలాసపతి పాల్గొన్నారు.



# కోదండరాం సదస్సు ను విజయవంతం చేయండి

**హుజురాబాద్, నవంబర్ 1, ప్రజా జ్యోతి:**

ఈనెల మూడవ తేదీన 3 స్థానిక సిటీ సెంట్రల్ లో జరిగే 'పౌర సమాజంతో కోదండరాం 'మాటా ముచ్చట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజేఎస్, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ గా నియామకమై మొదటిసారిగా హుజురాబాద్ పట్టణానికి వస్తున్న సందర్భంగా టీజేఎస్, పౌర, ఉద్యోగ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పౌర సమాజం తో కోదండరాం మాటా ముచ్చట కార్యక్రమం నిర్వహిస్తుట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ ముక్కెర రాజు, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి,వేల్పుల రత్నం, మార్త రవీందర్, భీమోజు సదానందం, కొత్తూరి రమేష్, పాక సతీష్, వేల్పుల ప్రభాకర్, సొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన టీచర్లకు సన్మానం

**★ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ఫలితమే ప్రభుత్వ ఉద్యోగాలు**



**కొడిమ్యాల,నవంబర్ 01, (ప్రజాజ్యోతి ):**

గురుకుల,డీఎస్సి 2024 లో నూతనంగా ఉద్యోగం పొందిన టీచర్లను గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబెడ్కర్ యువజన మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన టీచర్లు మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం,నాడు డా.బి.ఆర్ అంబేద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్ల ఫలితమే ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు.అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలోని పేద,బడుగు,బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కచ్చితంగా ఉండాలని,రాజ్యాంగ ముసాయిదాలో చేర్చిన వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా,స్వేచ్ఛగా రాజ్యాంగ ఫలాలు అందుకునేలా తీర్చిదిద్దారన్నారు.విద్యా,వైద్యం, ఉద్యోగాలు,ప్రభుత్వ పథకాల్లో రిజర్వేషన్లు ఉన్నాయి కాబట్టే చాలా మంది అభివృద్ధి ఫలాలు అందుకుంటారని వ్యాఖ్యానించారు.ప్రతి ఒక్కరు రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకొని వాటి ప్రకారం నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది గుడికందుల మహేష్,ఎస్సి,ఎస్టీ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిరుదుల లక్ష్మణ్,రాజబాబు,డేవిడ్ సన్, లెక్చరర్లు,డా.పి.తిరుపతి,ప్రవీణ్ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు గుండు రాజ్ కుమార్,కొత్తూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సార్వత్రిక దూరవిద్య ప్రవేశాల గడువు పెంపు

**నవంబర్ 15 వరకు పొడగింపు: ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్**

**జమ్మికుంట, నవంబర్1, ప్రజా జ్యోతి:**



జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం దూర విద్య లో బిఏ, బికాం,బి ఎస్సీ కోర్సుల అడ్మిషన్లకు దరఖాస్తు గడువును ఈ నెల 15 వరకు పొడగించినట్లు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్, కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాజేంద్రం ఒక ప్రకటన లో తెలిపారు.దూర విద్య లో ద్వితీయ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ట్యూషన్ ఫీజులు గడువులోపు ఆన్ లైన్ చెల్లింపు చేసుకోవాలని తెలిపారు..ప్రవేశాలకు సంబంధించిన సమాచారం కోసం 7382929775 నంబర్ ని కానీ ప్రభుతో డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కి నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు.

# డా.బంగారి రజనీ ప్రియదర్శినికి అత్యుత్తమ సేవా పురస్కారం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**




స్త్రీల వైద్య విభాగంలో తెలంగాణా రాష్ట్ర ఐ ఎం ఎ శాఖకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అత్యున్నత సేవా పురస్కారాన్ని హైదరాబాద్ లో తెలంగాణా ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షుడు డా.కాళి ప్రసాద్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని తెలంగాణా ఐ ఎం ఎ చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు చేపట్టిన అన్ని కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తన సూచనలు, సలహాల ద్వారా ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి తనవంతు సహకారం ఎంతో ఉందని, ఎంతపని ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమాన్ని చురుకుగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆమె చేసిన సేవలు ప్రశంసనీయమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా స్త్రీల వైద్యుల విభాగంలో రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఆమెకు అందించామని అన్నారు.ఈ సందర్భంగా డా. రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, దీనిద్వారా తన బాధ్యత ఇంకా పెరిగిందని రాబోయే రోజుల్లో తెలంగాణా వైద్య సమాజానికి ఉపయోగపడే విధంగా చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు.ఈ అవార్డు సాధించిన సందర్భంగా తెలంగాణా ఐ ఎం ఎ కాబోయే నూతన అధ్యక్షుడు డా. పి.కిషన్,ఐ ఎం ఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డా. ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్,కోశాధికారి విజయ్ కుమార్,తెలంగాణా మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.రాజ్ కుమార్,రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రో.డా బంగారి స్వామి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్యత, ఆత్మీయ సభను జయప్రదం చేయాలి

**చొప్పదండి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి ):**

కరీంనగర్ పద్మనాయక కల్యాణ మండపంలో ఈ నెల 3న జరగనున్న మాలల ఆత్మీయ, ఐక్యత సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు కోరారు. శుక్రవారం చొప్పదండి మాల మహానాడు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అక్టోబర్ 25న భద్రాచలంలో ప్రారంభించిన మాలల మహా పాదయాత్ర నవంబర్ 10 న జిల్లాకు చేరుకుంటుందని జిల్లా మాలలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్, మాలల ఐక్యత సమ్మేళన సభ కన్వీనర్, కార్పొరేటర్ గంట శ్రీనివాస్, మాల మహానాడు మండల అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య, గొల్లపల్లి మోహన్, సంబోజి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# వికాస తరంగిణి సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**సుల్తానాబాద్ నవంబర్ 1(ప్రజా జ్యోతి )**



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామీజీ వారి తిరు నక్షత్రమును పురష్కరించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. చిన్న జీయర్ స్వామివారి చిత్రపటానికి పూలమాలు వేసి వారికి మంగళ హారతులను సమర్పించి ఆచార్యులను పూజించుకోవడం జరిగింది. అనంతరం వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ ప్రతినిధులతో పాటు సభ్యులు భక్త బృందం అందరూ కలిసి స్థానిక ప్రధాన మార్కెట్లో ప్రజలకు వివిధ రకాల పండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పండ్లను స్వీకరించారు .ఈ సందర్భంగా అక్కడ సమావేశమైన భక్తులను, ప్రజలను ఉద్దేశించి సుల్తానాబాద్ వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి వారు గత 50 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవలను వివరించడం జరిగింది. జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేద పాఠశాలలను ప్రారంభించి, వేదాన్ని చిన్నపిల్లలకు నేర్పిస్తూ భవిష్యత్ తరాల వారికి మన ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నారని, అంధుల కు సైతం మామూలు విద్యుత్ తో పాటు సాంకేతిక విద్యను ఇతర పరిజ్ఞానాన్ని అందిస్తూ వారిని కూడా సమాజంలో ఆంధ్రుల తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు దాంతోపాటు అనేక చోట్ల నిత్య అన్నదానాలు అనేక ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమా లు నిర్వహిస్తున్నారని కొనియాడారు..అలాగే స్వామివారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈరోజు నుంచి గత ఐదు రోజుల వరకు చేపట్టబోయే అనేక కార్యక్రమాల గురించి వివరించారు..సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు కూడా వికాస్తానని భక్త బృందం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి, పెరికిద్దే ఆంజనేయస్వామి ఆలయాల అర్చకులు సౌమ్యత్రి శ్రావణ్ కుమార్ , కొండపలకల అభిలాష్ తో పాటు వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, గొట్టం మహేష్, శ్రీగిరి శ్రీనివాస కోఆర్డినేటర్ లు సాదుల సునీత,పొదిల్లా రమేష్, గొట్టం రమేష్, జలజ, సుభాషిణి, ఉమ, నారయణరావు, గసగంటి రవీందర్, శ్రీనివాస్, వడ్లూరి శ్రీకాంత్, పురంశెట్టి రమేష్ శ్రీ చరణ్ శ్రీ వైష్ణవి హరికృష్ణ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కోరపల్లి చెరువులో అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలి

**హెచ్ ఆర్ సి లో ఫిర్యాదు చేసిన ఏబీవీపీ నేత**

**జమ్మికుంట,నవంబర్1,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామ చెరువులో విద్యుత్ శాఖ వారు అక్రమంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆపాలని మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఏబీవీపీ నాయకులు దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట నుంచి కోరపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న గ్రామ చెరువులో విద్యుత్ శాఖ అధికారులు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న స్థలంలో మట్టి పోసి అక్కడ అక్రమ కట్టడం నిర్మిస్తున్నారని దీనిపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని ఆయన అన్నారు. ఈ అక్రమ కట్టడం ద్వారా చెరువు యొక్క నీటి సామర్థ్యం తగ్గి గ్రామ ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బంది కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. 1988 కాలంలో కోరపల్లి చెరువు ఆనకట్ట తెగి వందల ఎకరాలు పంట నష్టం జరిగిందని అదే విధంగా ఊరు లోకి నీరు రావడంతో ప్రజలకు ఇబ్బంది జరిగిన విషయం ప్రజలు ఇంకా మర్చిపోలేదని ఆయన తెలిపారు. ఒకవేళ సబ్ స్టేషన్ నిర్మిస్తే వర్షాకాలంలో చెరువులో నీరు వచ్చినప్పుడు షార్ట్ సర్క్యూట్ అయి గ్రామ ప్రజలకు ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంటుందని అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణం పై సర్వే జరిపి నిర్మాణాన్ని తొలగించాలని ఆయన మానవ హక్కుల సంఘాన్ని కోరారు.



# పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సరికాదు

**– బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి**

*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*



తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సమంజసం కాదని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ నాయకుడని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడని వివరించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడం పట్ల మన రాష్ట్రంలోనే కాక వేరే రాష్ట్రాలలో ఉన్న ఆర్యవైశ్యులతో పాటు తెలుగు బాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. అలాగే తొలగించిన పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పున:ప్రతిష్ఠాంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సురవరం ప్రతాప్ రెడ్డి గారు తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయని, అతడి పేరు కోసం శ్రీరాముడు పేరును తొలగించడం సరి కాదని కోరారు. కరీంనగర్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడకంటి శ్రీనివాస్, మీడియా కమిటీ చైర్మన్ చిట్టుమల్ల మహేందర్, వివాహ పరిచయ వేదిక కమిటీ చైర్మన్ రాచమల్ల భద్రయ్య, సాంస్కృతిక కమిటీ చైర్మన్ గోగుల ప్రసాద్, వాణిజ్య సెల్ కమిటీ చైర్మన్ దేవిశెట్టి రమేశ్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జిడిగే సాయి కృష్ణ, పొట్టి శ్రీ రాములు, ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల రామేశం పాల్గొన్నారు.

# అకాల వర్షం... ఆగమైన రైతన్న...





*ఇల్లందకుంట, నవంబర్ 1, ప్రజా జ్యోతి:*

అన్నదాతకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుకు అందాల్సిన రైతు భరోసా డబ్బులు అందక బాధపడుతున్న రైతులకు మూలుగే నక్కపై తాటిపండు పడ్డట్లుగా ఇటీవల కురిసిన అకాల వర్షం రైతన్నను నిండా ముంచింది.. కోతగాచ్చిన పొలాలు, ఎరవాల్సిన పత్తి అకాల వర్షానికి నేల కోరిగాయి.. దీంతో రైతన్న చేసేదేం లేక తలలు పట్టుకొని పంట పొలాల్లో దిక్కుతోచని స్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇల్లందకుంట మండలం లోని మర్రివానిపల్లి గ్రామంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి రైతులకు చేతికొచ్చిన పంట పొలాలు నేలకొరిగాయి.. రైతులు తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి కోతకు వచ్చిన వరి పొలాలన్నీ నేలకొరిగి వడ్లు రాలి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి... దీంతో రైతులు చేసేదేం లేక వ్యవసాయ విస్తరణ అధికారి మమత కు విషయం తెలియజేయగా శుక్రవారం రైతుల వరి పొలాల వద్దకు క్షేత్ర ప్రదర్శనలో భాగంగా నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించారు.. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అకాల వర్షంతో నోటికాడికి వచ్చిన పంట నేలమట్టం అయిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో రైతులు కలాల గణపతి రెడ్డి పతి ,బోడ మహేందర్, తిరుపతి రెడ్డి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సమగ్ర కుటుంబ సర్వే కి సర్వం సిద్ధం

**మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ రెడ్డి**

*ఇల్లందకుంట, నవంబర్1, ప్రజాజ్యోతి:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అంగన్వాడీ, ఆశ వర్కర్, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల కు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించామని ఇల్లందకుంట మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ రెడ్డి తెలిపారు...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా నవంబర్ 1 నుండి నవంబర్ 3 తేది వరకు ఇంటింటికి ఎన్యుమరేటర్స్ స్టిక్కర్లు అతికించటం జరుగుతున్నదని, ఈ సర్వే లో భాగంగా నవంబర్ 6 నుండి నవంబర్ 18 వరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని కుటుంబ యజమానులు అందుబాటులో ఉండి ఎన్యుమరేటర్స్ కి పూర్తి వివరాలను తెలుపాలని కరుణాకర్ రెడ్డి కోరారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు శ్రీ నిజ ఎంపిక

*సుల్తానాబాద్ నవంబర్ 1( ప్రజా జ్యోతి )*



సుల్తానాబాద్ మండలం లోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని బి శ్రీనిజ రాష్ట్రస్థాయిహ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాలు ఎర్రవెల్లి స్వప్న రావు లు తెలిపారు. ఈనెల రెండవ తేదీ నుండి ఆసిఫాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీనిజ పాల్గొంటుందని ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాలు ఎర్రవెల్లి ఎర్రవెల్లి స్వప్నరావు లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నిజ అనే విద్యార్థిని ప్రిన్సిపాల్ గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాలు ఎర్రబెల్లి స్వప్న రావు లు అభినందించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

*ప్రజాజ్యోతి కరీంనగర్ రూరల్:*

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్లోని సహజ కళాశాల, ఢిల్లీ జూనియర్ కళాశాల ఏరియాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి బాధ్యులు పటేల్ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. సమితి బాధ్యులు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ సమితి నిర్వాహకులు బండ గోపాలరెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ జి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సర్దార్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా ప్రభుత్వ నిర్వహించడం చాలా గర్వించదగ్గ విషయమన్నారు. సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని స్థానిక విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం రేకుర్తి – కొత్తపెల్లి రోడ్డు మార్గానికి సర్దార్ పటేల్ మార్గ్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు నాగమల్ల సురేష్, డిల్లీ జూనియర్ కలశాల చెర్మెన్ సతీష్ రెడ్డి, పసుల శ్రావణ్, తౌర్తి శ్రీనివాస్, నక్క ప్రమోద్, పుర ప్రముఖులు, విద్యార్థి నాయకులు, కార్మికనాయకులు, న్యాయవాదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు..**

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు.**



*ఇల్లందకుంట, నవంబర్ 01, ప్రజాజ్యోతి:*

భారతదేశ మాజీ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ యొక్క 40 వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ యొక్క ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు..అనంతరం రామారావు మాట్లాడు తూ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉక్కు మహిళ వీర వనిత గరీబ్ హటావో నినాదంతో పేదరికాన్ని తొలగించి దేశాన్ని రక్షించండి అనే నినాదంతో పిలుపునిచ్చి అన్ని రంగాల అభ్యున్నతికి కృషి చేశారు అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాని, గొడిశాల పరమేష్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, పైడిపల్లి దేవేందర్, వెంకన్న, నెరేళ్ల కుమార్, మోహన్ రెడ్డి , కురిమిండ్ల చిరంజీవి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజబాబు, రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు గంగారపు మహేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## డైట్ మరియు కాస్మొటిక్ చార్జీల పెంపు పట్ల హర్షం

**వీణవంక నవంబర్ 01: (ప్రజాజ్యోతి )** విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎంతో ఉదారంగా 5వ తరగతి నుండి 7 వ తరగతి విద్యార్థులకు డైట్ ఛార్జ్ రూ.950 నుండి రూ1330 వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100 నుండి రూ.1540 వరకు, ఇంటర్మీడియట్ &డిగ్రీ విద్యార్థులకు డైట్ చార్జీలను రూ.1500 నుండి రూ.2100 లకు మరియు కాస్మొటిక్ చార్జీలు 200 లకు పెంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యుటిసి.ఎం భట్టి విక్రమార్క మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. స్వీట్స్ పంచుతూ తమ ఆనందం పంచుకున్నారు. విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్ మందారపు సంపత్, అధ్యాపక బృందం మరియు ఆఫీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల నమోదును తేదీని పొడగించాలి

**–సర్దార్ రవీందర్ సింగ్**
**సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్**



*ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో*

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటర్ల నమోదు కోసం తేదీని పొడగించాలని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఎలక్షన్ కమీషన్ ను అధికారిని కెమసారం తిరుపతి, సుంకె దేవకిషన్ లతో కలిసి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది.ఓటర్ నమోదుకు చివరి తేదీ ఈ నెల అరోవ తారీకు వరకు సమయం ఇచ్చారని కానీ నమోదు ఇబ్బందులు అదేవిధంగా సాంకేతిక సమస్యలు ప్రతి జిల్లాలో నమోదు కు మౌలిక సదుపాయాలు లేనందున తక్కువ సంఖ్యలో ఓటర్లు నమోదు కావడం జరుగుతుంది.కావున ఓటర్లు ఓటర్ నమోదు కోసం ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన నిబంధనల ప్రకారం ఓట్లను నమోదు చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పట్టభద్రులు ఎదుర్కొంటున్నారు.ప్రతి జిల్లాలో అన్ని శాఖలలో వారితో ఓటర్ నమోదు కోసం ప్రత్యేక ఏర్పాటు చెయ్యాలని ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఓటర్ నమోదు పక్రియలో భాగంగా ఓటర్ నమోదు కోసం ప్రత్యేక అవగాహన కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకొని కనీసం మరో రెండు నెలల పాటు ఓటర్ల నమోదు తేదీ పెంచాలని కోరడం జరిగింది.

## నవంబర్ ఆరు లోపు ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం..**




*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో*

రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు..కరీంనగర్ పట్టణంలో పలు పాఠశాలలో ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు.ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు.గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఆర్జీ -3, ఏఎల్పి

**– 5.22 లక్షల టన్నులు సాధించిన ఆర్జీ–3**

**– 0.26 లక్షల టన్నులు సాధించిన సాధించిన ఏఎల్పి**

**– ప్రకటన ద్వారా నవంబర్ నెల ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఏంలు**




*రామగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి ):*

నవంబర్ మాస నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ఆర్జీ–3, ఏఎల్పి ఏరియాలు సాధించాయి. ఈ మేరకు శుక్రవారం ఆర్జీ–3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, ఏఎల్పి జీఎం కొప్పుల.వెంకటేశ్వర్లు ఉత్పత్తి వివరాలను వేరువేరు ప్రకటన ద్వారా వెల్లడించారు. నవంబర్ నెలలో ఆర్జీ–3 ఏరియా నిర్దేశిత 4.39 లక్షలా టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను, 5.22 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 119 శాతం లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు. ఏఎల్పి ఏరియా నిర్దేశిత 0.8 లక్షలా టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను, 0.26 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 315 శాతం లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు. ఇందులో ఆర్జీ–3 ఏరియాలోని ఓసిపి–1 ప్రాజెక్టు 2.19 లక్షలా టన్నుల నిర్దేశిత లక్ష్యానికి గాను 2.46 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి 112 శాతం, ఓసిపి–2 ప్రాజెక్టు 2.20 లక్షలా టన్నుల నిర్దేశిత లక్ష్యానికి గాను 2.76 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి 126 శాతం సాధించిందని తెలిపారు. 0.16 లక్షల టన్నుల బొగ్గును ఏఎల్పి నుండి, 6.04లక్షల టన్నుల బొగ్గును ఆర్జీ–3 నుండి రవాణా చేసినట్లు తెలిపారు. ఆర్జీ –3 ఏరియాలోని రెండు ప్రాజెక్టుల నుండి ఓవర్ బర్డెన్ మట్టి తొలగింపులో 88 శాతంతో 42.70లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను, 37.65 లక్షల క్యూబిక్ మీటర్ల మాత్రమే తొలగించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. పత్రిక సమావేశాలకు స్వస్తి పలికిన జీఎం కార్యాలయాలు : సింగరేణిలో జీఎం కార్యాలయాల్లో ఏర్పాటు చేసే నెలవారి విలేకరుల సమావేశలకు అత్యంత ప్రముఖత ఉంది. సింగరేణి సంస్థలో ప్రతి నెలలో ఆయా ఏరియాలలోని గనుల్లో సాధించిన ఉత్పత్తి వివరాలు, ఉద్యోగుల కార్మికులకు సంక్షేమను సంబంధించిన వివరాలతో గనుల్లో నూతనంగా తీసుకున్న రక్షణ చర్యలపై ప్రాజెక్టులా ఉన్నతాధికారులతో పాటు ఏరియాలోని గుర్తింపు, ప్రతినిద్య సంఘాల ప్రతినిధులతో కలిసి జీఎంలు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడిస్తారు. ఈ సమావేశంలో ఏరియాలోని కార్మికుల సమస్యలతో పాటు, వారి సంక్షేమానికి సంబంధించిన అనేక అంశాలు విలేకరులు సమావేశంలో చర్చకు వచ్చేవి. అదేవిధంగా సింగరేణి విస్తరణకు సంబంధించినటువంటి సమస్యలు, వాటికి యజమానిని తీసుకుంటున్న చర్యలు, భూ నిర్వాసితుల సమస్యలు వంటివి నేరుగా జీఎంలా దృష్టికి వెళ్లి పరిష్కారానికి ఆస్కారం ఉండేది. ఇంతలా ప్రాముఖ్యత ఉన్న నెలవారి విలేకరుల సమావేశాలను ఆర్జీ–3 యజమాన్యం గత ఆరు మాసలకు పైగా నిర్వహించకుండా కేవలం పత్రిక ప్రకటనలా ద్వారా వెల్లడిస్తూన్నారు. దీంతో కేవలం ఉత్పత్తికి సంబంధించిన వివరాలే తప్ప కార్మికుల సమస్యలపై తీసుకున్న రక్షణ చర్యలు, సంక్షేమం పై ప్రస్తావనే లేకుండా పోతోంది. ఇప్పటికైనా ఆర్జీ–త్రీ యజమాన్యం, అనాదిగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ అందుకు తగ్గ చొరవ తీసుకోవాల్సిందిగా పలువురు విద్యధీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుల గణనలో ముదిరాజులు తమ సంఖ్య బలాన్ని చాటాలి

**– జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్, తీగల సమ్మయ్య**

*రామగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి ):*

ఈ నెల 6వ తేదీ నుండి నుండి కుల గణనలో ముదిరాజులందరూ తమ సంఖ్య బలాన్ని చాటాలనీ జిల్లా ముదిరాజు సంఘం అధ్యక్షలు పిల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తీగల సమ్మయ్యలు బుధవారం ఒక పత్రిక పక్రటనలో పేర్కొన్నారు. ముదిరాజ్ కులస్తులు, వాడుక భాషలో గల తెనుగు అనీకాకుండా ముదురాజులమని జరగబోయే కుల సర్వేలో పేర్కొనలన్నారు. దీంతో రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య బలం పెరగడంతోపాటు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆరో తారీకు నుండి జరగబోయే బీసీ కులగణలో కచ్చితంగా ముదిరాజులమని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కరీంనగర్ బీసీ చైర్మన్ గోపీచెట్టి నిరంజన్ నీ కలిసి ముదిరాజు లను బీసీ–డీ నుంచి బీసీ–ఏ ల్ చేర్చాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ బల్మూరి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎగ్గని శ్రీనివాస్



*జమ్మికుంట, నవంబర్ 1, ప్రజాజ్యోతి :*

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన సందర్భంగా ఆయనను జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎగ్గని శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు... ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన యువ నాయకుడు బల్మూరి వెంకట్ అని అన్నారు. విద్యార్థి నాయకుడి నుండి ఎమ్మెల్సీగా ఎదిగి రాష్ట్రంలోనే అతి చిన్న వయసు నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న బల్మూరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆ భగవంతుడిని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**– క్యాన్సర్ వ్యాధిగ్రాస్తులకి తోచిన సహాయం అందిస్తాం**

**– రాఖీ పటేల్ సేవ సమితి సభ్యులు**



*మల్లాపూర్ నవంబర్ 01, ప్రజాజ్యోతి:*

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన కరత్ వనిత గత కొద్ది రోజులుగా బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్నా విషయం తెలుసుకొని ముత్యాల రాకేష్ మొదటి వర్ధంతి సందర్భంగా రాఖీ పటేల్ సేవ సమితి ద్వారా వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం రూ.6వేల ఆర్థిక సహాయం అందించారు. మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ సేవా సంస్థ ద్వారా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు ఇక నుండి తమ వంతుగా తోచినంత సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుక సంజీవ్, లవంగ శివ, ఇల్లేందుల మనోజ్, కనుక రాకేష్ సంద వెంకటేష్, మినుగు నరేష్, ముత్యాల ప్రశాంత్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన షేక్ ముజాహిద్

*కోరుట్ల, నవంబర్ 01, ప్రజా జ్యోతి*



ప్రసూతి నిమిత్తం ఓ మహిళ కు ఓ నెగెటివ్ రక్తం అవసరం ని వైద్యులు తెలుపగా వారి బంధువులు కోరుట్ల సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అమేర్ ఖాన్ ని సంప్రదించగా జగిత్యాల సమాజీక కార్యకర్త రియాజుద్దీన్ సమాచారం ఇవ్వగా అతను వెంటనే స్పందించి షేక్ ముజాహిద్ అరుదైన ఓ నెగెటివ్ గ్రూప్ రక్తానికి చెందిన అతనిని రక్తం ఇవ్వాలని కోరాగా. అతను స్పందించి రక్తనిధికి వెళ్లి రక్తదానం చేశాడు. రక్తదాత షేక్ ముజాహిద్ మాట్లాడుతూ అతను ఇప్పటివరకు పదాకోండావసారి సారి రక్తదానం చేశారని పేర్కొన్నారు. రక్తదానం చేసిన ముజహిద్ ను మహిళా రోగి బందువులు, కోరుట్ల రక్త దాతల సమూహం సభ్యులు, జగిత్యాల జిల్లా ప్రాణ దాతల సమూహం సభ్యులు, అమెర్ ఖాన్, షా ఖాన్, షాను, రియాజుద్దీన్ తదితరులు అభినందించారు.

# హత్య కేసు ను చేధించిన పోలీసులు

**–నిందితుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**–వివరాలు వెల్లడించిన డిఎస్పి ఉమామహేశ్వరరావు**

*మల్లాపూర్, నవంబర్ 1, ప్రజాజ్యోతి:*

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో బుధవారం జరిగిన హత్య కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు హత్యకు సంబంధించిన వివరాలను డిఎస్పి ఉమామహేశ్వరరావు వెల్లడించారు.వేంపల్లి గ్రామానికి చెందిన వేలుమల రమేష్ 35 సంవత్సరాలు అతనికి 2015 వ సంవత్సరంలో అలిపూర్ గ్రామానికి చెందిన సునీత (26) సంవత్సరాలు వివాహం




అయింది. వారికి ఒక కూతురు 8 సంవత్సరాలు ఒక కొడుకు 6 సంవత్సరాలు కలరు.రమేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళుతూ ఉంటాడు. రమేష్ నెల రోజుల క్రితం దుబాయ్ నుంచి తిరిగి వచ్చి అప్పటినుండి తన భార్య సునీతకు ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకుని ఉంది అని తరచూ తిట్టడం కొట్టడం చేస్తూ ఉండేవాడు. అయినా కూడా అతనికి అనుమానం తీరకపోవడంతో గత బుధవారం రమేష్ భార్యతో గొడవ పెట్టుకొని నీకు వేరే వారితో అక్రమంగా సంబం ధం ఉందని ముక్కుపై ఎడమ కన్నుపై గుద్దగా తీవ్ర రక్త స్రావమై కింద పడడంతో గొంతు పిసికి చంపడాని తెలిపారు.బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు కోరుట్ల సీఐ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్సై పబ్బ కిరణ్ నిందితుని ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టు కొని విచారించగా సునీతను గొంతుకు పిసికి చంపిన నేరం ఒప్పుకోగా ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన కోరుట్ల సీఐ బి.సురేష్ బాబు,ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ ని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్,మెట్పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన టీజీపీఏ రాష్ట్ర కమిటి

**మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంపు హర్షణీయంటీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**




*జమ్మికుంట, నవంబర్1, ప్రజాజ్యోతి:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ క్యాటరింగ్ ,కాస్మోటిక్ చార్జీలు అమలు చేయడం తో విద్యార్థులు తల్లిదండ్రులు,టీజీపీఏ సంఘం కృతజ్ఞతలు తెలిపారు...ఈ సందర్భంగా టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన సభ సమావేశాల వేదికగా తెలంగాణలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ,జనరల్ గురుకులాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కు కాస్మోటిక్ డైట్ చార్జెస్ పెంచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలనీ టీజీపీఏ వ్యవస్థాపకులు మోతుకూరు యాదయ్య గత సభలలో డిమాండ్ చేశారని అన్నారు..నాణ్యమైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనము, మెరుగైన వైద్యం మౌలిక సదుపాయాలు విద్యార్థులకు అందించాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.. మిగతా బిల్లులు కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. పది నెలలగా గురుకులాల్లో రకరకాల కారణాలతో చనిపోయిన విద్యార్థులకు ప్రభుత్వం పది లక్షల ఎక్స్రేషియా, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు...ఈ కార్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొంద్ర లావణ్య, సభ్యులు యాకయ్య పాల్గొన్నారు

దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

## బీసీ బి నుండి ఈ లోకి చేర్చాలి.

**ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ శుక్రుద్దీన్.**



*జమ్మికుంట, నవంబర్1,ప్రజాజ్యోతి:*

కరీంనగర్ కలెక్టరేట్ లో బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ శుక్రుద్దీన్ దూదేకుల కులస్తుల స్థితిగతుల పైన బీసీ కమిషన్ చైర్మన్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, దూదేకులను బీసీ బీ నుండి బీసీ ఈ లోకి మార్చాలని, రాష్ట్రంలో జనాభాపరంగా 10 లక్షలు గా ఉన్న దూదేకులు ఇంతవరకు ప్రభుత్వపరంగా ఎటువంటి లబ్ధి చేకూరాలేదని, దూదేకులకు ప్రత్యేకమైన మైనారిటీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచాలని, రాజకీయంగా దూదేకుల కులస్తులకు అవకాశాలు కల్పించాలని, దూదేకుల కులవృత్తి మూలనపడిన పరిస్థితులలో వారికి ప్రత్యామ్నాయ ఆర్థిక మార్గాలు చూపించి వారి స్థితిగతులను మార్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ బిసి మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుష్, కోశాధికారి అబ్దుల్ బషీర్, వైస్ ప్రెసిడెంట్ ఖజా మీయా, జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ రహీం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి

**బిసి కమిషన్ చైర్మన్ కు ముదిరాజ్ మహాసభ వినతి**



*గోదావరిఖని, నవంబర్ 1, ప్రజాజ్యోతి:*

ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని ముదిరాజ్ మహాసభ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారంరామగుండం నియోజకవర్గం ఇంచార్జి అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ కు వినతి పత్రం అందజేశారు.కులగణన జరగాలని, కులగణన ద్వారా పెంచే రిజర్వేషన్లలో ముదిరాజులకు రావాల్సిన న్యాయమైన వాటా తప్పనిసరిగా ఇవ్వాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ముదిరాజులు బిసి డి నుండి బిసి ఏ కు మార్చాలని,ముదిరాజులకు అభయ హస్తం హామీలు అమలు పరుచాలని,కామారెడ్డి బిసి డిక్లరేషన్లో మొదటి అంశం అయిన బిసి రిజర్వేషన్ అంశానికి చర్యలు చేపట్టి కులగణన సంపూర్ణంగా పూర్తి చేసి బిసి ల రిజర్వేషన్ కూడా బిసి ల జనాభ ప్రాతిపదికన పెంచాలని, పెరిగే రిజర్వేషన్లో ముదిరాజులకు జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు బిసి లకు కల్పించాలని, జీ.వో.15 ముదిరాజ్,ముత్తరాశి,తెనుగోళ్ళు బిసి డి నుండి బిసి ఏ పునరుద్ధరణ చేసి తక్షణమే బీసీ ఏ లో చేర్చాలని, ముదిరాజ్ కార్పొరేషన్ కు సంవత్సరానికి రూ.1000కోట్ల నిధులు కేటాయించాలని,జీ.ఓ. ఎమ్.ఎస్ నెం 98(రుక్రూట్మెంట్ )జీ.ఓ.ఎమ్.ఎస్,నెం. 74,నెం 4, 6 జీఓ ల ప్రకారం చెరువులు, కుంటలపై, మత్స్య సంపదపై తెనుగు,ముదిరాజ్,ముత్తరాశి, బెస్త, గంగపుత్ర, గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలని, తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కో –ఆపరేటివ్ పెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరపాలని,చైర్మన్ ,పాలక మండలి నియమించాలని,వివిధ జిల్లాలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహాక్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో 8వ కాలనీ పట్టణ అధ్యక్షులు మేడి సదయ్య ,రామగుండం నియోజకవర్గం యూత్ ఇంచార్జి జిట్టవేణి వేణు ఉన్నారు.

## ఫ్లోరింగ్ నిర్మాణ పనుల పర్యవేక్షణ

**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



*కోరుట్ల , నవంబర్ 1, ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సీసీ ఫ్లోరింగ్ నిర్మాణం కోసం ఎస్డిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేయించిన జువ్వాడి నర్సింగరావు అట్టి నిధులు పది లక్షల రూపాయలతో చేపట్టిన సిసి ఫ్లోరింగ్ నిర్మాణ పనులను శుక్రవారం పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కోసం ఎలాంటి నిధులు మంజూరు చేయకపోగా ఇటీవల పట్టణ ప్రజల సహకారంతో విష్వక్సేన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని. గత పాలకులు అభివృద్ధి చేశామని చెప్పుకోవడమే తప్ప ఎలాంటి అభివృద్ధికి ఆలయం నేర్చుకోలేదని అంతేకాకుండా త్వరలోనే తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజల వినియోగంలోకి తీసుకొస్తామని తెలిపారు కళ్యాణ మండప అభివృద్ధి కోసం 60 లక్షల నిధులు మంజూరు కాపడ్డాయని త్వరలోనే టెండర్ ప్రక్రియ ద్వారా పనులు ప్రారంభించి ఏడాది తిరిగే లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణ రావు తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్, వాసం అజయ్ ,ఆర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంఐఎం అధ్యక్షున్ని కి సన్మానం

**–సీనియర్ ఎంఐఎం నాయకుడు ఖురేషి అబ్దుల్ హఫీజ్**

*కోరుట్ల, నవంబర్ 01 ప్రజా జ్యోతి*

ఆల్ ఇండియా మజిలీస్ ఇతిహాదుల్ ముస్లిం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షునిగా మహమ్మద్ రఫీ ఎన్నికైన సందర్భంగా ఎంఐఎం సీనియర్ నాయకుడు అబ్దుల్ హఫీజ్ ఖురేషి పూల మాల శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రఫీ మాట్లాడుతూ ఆలిండియా ఎంఐఎం అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ, తెలంగాణ ఎంఐఎం పార్టీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం పార్టీ తెలంగాణ ఇన్చార్జి సమద్ బిన్ అబ్దాద్, ఉమ్మడి జిల్లా కరీంనగర్ ఎంఐఎం పార్టీ ఇంచార్జ్ గులాం అహ్మద్ గార్లను ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రఫీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవితో ఇంకా భారం పెరిగిందని పార్టీని మరింత ముందుకు సాగిస్తానని, యువకులను ప్రజలను ఇంకా చైతన్యవంతంలో పార్టీలో చురుకుగా పనిచేసే విధంగా కష్టపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు ఎండి చాంద్, ఎండి ముజాహిద్, అబ్దుల్ రహీం, ఎండి వాజిద్, ఎండి ఫయాజ్ ,ఎండి సల్మాన్, ఎండి కలీం భాయ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు ఇంటింటి సర్వే కు సహకరించాలి

**– ఇంటింటి సర్వేలో భాగంగా స్టిక్కర్ల అంటివేత...**

**– 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్**



*కోరుట్ల, నవంబర్ 01, ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణ 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా ఈరోజు ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్టిక్కర్లు అంటి వేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈకార్యక్రమంలో ఆర్డీవో ఎల్ జీవాకర్ రెడ్డి ,తహసీల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఆర్ఐలు రాజేందర్ , అమర్ సమద్ ,వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్వార్డ్ సూపర్వైజర్ టిపిఎస్ ప్రవీణ్ కుమార్, వార్డు ఆఫీసర్ జగ్గల్ల రమేష్ ఆర్పి వనిత, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు హార్వెస్టర్ యంత్రంలో పడి తెగిపోయిన డ్రైవర్ చేయి

*ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:*



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన పోనేటి ప్రశాంత్ అనే వ్యక్తి హార్వెస్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా గురువారం చింతలపల్లి లో వరి హార్వెస్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు చేయి వరి కోత మిషన్ లో చేయి పడి తెగిపోయింది. గ్రామస్తుల సమాచారం మేరకు హుటాహుటిన తరలి వెళ్లిన 108 సిబ్బంది ఈ ఎం టి రొంటాల సురేష్ కుమార్ , పైలట్ అశోక్ రెడ్డి లు ప్రధమ చికిత్స అందిస్తూ హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు.

# రైలు నుండి పడి యువకుని మృతి





*జమ్మికుంట, నవంబర్ 1, ప్రజాజ్యోతి:*

సికింద్రాబాద్ నుండి వస్తున్న రైలు నుండి ఉప్పల్ జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య భీంపల్లి గ్రామం వద్ద రైలు పట్టాలపై పడి గుర్తు తెలియని వ్యక్తి గాయాలు కాగా మృతి చెందినట్లు ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి మాట్లాడుతూ గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 35–40 సంవత్సరాలు గుర్తు తెలియని ఎగువ రైలు బండి నుండి భీంపల్లి గ్రామం వద్ద రైలు పట్టాలపై పడి గాయాలు అయి బ్రతికి ఉండగా ప్రక్కన పొలములో పనిచేయుచున్న వారు ప్రక్కకు తీసుక రాగ మృతుడుని అడుగగా మంథని దగ్గర ఊరు అని చెప్పాడని,మృతుడు వికలాంగుడు రెండు కాళ్ళు లేవని తెలిపారు..మృతుని ఎడమ వైపు ఛాతి పై లత అని తెలుగులో పచ్చ బొట్టు ఉన్నదని నలుపు ఎరుపు గ్రే రంగు అడ్డం గీతల డిజైన్ హాఫ్ టీ షర్ట్ బూడిద రంగు నెక్కరు ధరించి ఉన్నాడు ఇవి తప్ప మృతుని వద్ద ఇలాంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు... శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ గదిలో భద్ర పరిచనైనదని అన్నారు... ఏమైనా వివరాలు తెలిసినచో ఫోన్ నెంబర్ 9949304574, 8712658604 కి సమాచారం ఇవ్వలని తెలిపారు.

# సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే

**– ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

*రామగిరి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి ):*

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనీ విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ★ బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంలో ఆటంకాలు, అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. కర్ణాటక లో చేపట్టిన సర్వే వివరాలు 10 సంవత్సరాలు గడిచిన బయట పెట్టలేదని ,తెలంగాణలో మాత్రం పారదర్శకంగా సర్వే చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై చర్చించిన సమయంలో అడ్వకేట్ జనరల్ సైతం పాల్గొన్నారని తెలిపారు. ప్రస్తుతం తాము ఒక పార్టీకి చెందిన వారం కాదని అన్నారు. కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. న్యాయ నిపుణుల సలహాల మేరకు బీసీ కమిషన్ కార్యక్రమాలు యాథా విధిగా కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి అనేక మంది ప్రతినిధులు వారి విజ్ఞప్తి తెలియజేశారని, కులాల స్థితిగతుల గురించి కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు. బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 4 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్నారు. బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియజేశారని అన్నారు. బిసి కులగణన తెరమీదకి వచ్చిన తరువాత బీసీ కులాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓసీలలోని అన్ని కులాలకు సంబంధించి లెక్కలు తేలాలని సర్వే జరుగుతుందని, అందులో భాగంగా బీసీ కమిషన్ సంబంధించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ గురించి వచ్చినప్పటికీ ప్రజల స్థితిగతుల గురించి అందించిన అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే 3,4 రోజులలో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్ర స్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ లు కోయ శ్రీహర్ష, సందీప్ కుమార్ ఝు, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమగ్ర కుల గణన అత్యంత పారదర్శకంగా చేపట్టాలి

**బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**

*ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ విచారణ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ బీసీ కమిషన్ ముందు బీసీ రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఉన్న రిజర్వేషన్లను కాస్త గత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల లో 27% ఉన్నటువంటి రిజర్వేషన్లను కుదించి ఎన్నికలు జరిపారు.బీసీలు వివిధ నియోజకవర్గాల్లో , మండలాలు, గ్రామాలలో తీవ్రంగా నష్టపోయారు. ఎంపీటీసీలు, ఎంపీపీ లు, జడ్పిటిసిలు, సర్పంచులు కావాల్సిన వివిధ బీసీ సామాజిక వర్గాలకు చెందిన బీసీలు రిజర్వేషన్లు తక్కువగా ఉండడం వల్ల వారు పదవులను అలంకరించ లేకపోయారు. ఇప్పటికీ దేశంలో 2,600 పైచీలకు బీసీ కులాలు ఉంటే కేవలం పార్లమెంటు అసెంబ్లీలో అడుగుపెట్టిన కులాలు 160 కులాలు మాత్రమే అడుగు పెట్టాయి అంటే ఈ లెక్కన చూస్తే అడుగు పెట్టని కులాలు చాలా వరకు ఉన్నాయని బీసీ రిజర్వేషన్లు పెంచడం వల్ల వెనుకబడిన కులాల వారికి సర్పంచులుగా, జెడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, ఎంపీపీలుగా పదవులను అలంకరించే అవకాశం ఉంటుంది కాబట్టి ఆ దిశగా సమగ్ర కులగణన చేపట్టి బీసీల కులాల అభివృద్ధికి పాటుపడే విధంగా కృషిచేయాలని బీసీ కమిషన్ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన సిరిసిల్ల వాసి



*సిరిసిల్ల, నవంబర్ 1, ప్రజాజ్యోతి*

సిరిసిల్ల పట్టణంలోని ఏరియా పశు వైద్యశాలకు పట్టణానికి చెందిన డాక్టర్ గడ్డం శ్రీధర్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన కరీంనగర్ లో జిల్లా అధికారిగా పనిచేసి బదిలీపై సిరిసిల్ల రావడం జరిగింది. ఇక్కడ ప్రస్తుతం వీధిలో నిర్వహిస్తున్న డాక్టర్ రమణ మూర్తి పదవీ విరమణ అయ్యారు. ప్రస్తుత డాక్టర్ రమణమూర్తి పూర్తి బాధ్యతలు సోమవారం డాక్టర్ గడ్డం శ్రీధర్ కు అప్పగించడం జరుగుతుంది తెలిపారు.

# హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి..

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

**జిల్లా వ్యాప్తంగా మొదలైన సర్వేపలు మండలాల్లో ఆకస్మికంగా తనిఖీ**

*సిరిసిల్ల: నవంబర్ 1 (ప్రజా జ్యోతి )*

హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలుకాగా, బోయినపల్లి మండల కేంద్రములోని 11 వ వార్డు, అలాగే వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లిలో చేపట్టిన సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమారేటర్ బ్లాక్ లోని ఐదు ఇండ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా 2024 నవంబర్ 1 నుండి 3 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎంపీడీఓలు జయశీల, రాజీవ్ మల్హోత్రా, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

